www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 26 మార్చి 2025

5

కోనసీమ

వెలిచేరు గ్రామంలో నవోదయం-2

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కొత్తపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వెలిచేరు గ్రామంలో నవోదయం-2 కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ వేముల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ టి.రాజేశ్వరరావు మాట్లాడుతూ సారా తయారీ, అమ్మకాలు జరిపితే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, విద్యుత్ కట్ చేస్తామన్నారు. అమలాపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అంతా సహకరించాలన్నారు. ఎక్సైజ్ సీఐ కాత్యాయని మాట్లాడుతూ వెలిచేరును సారారహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి అందరి సహకారం కావాలన్నారు.

కార్యక్రమానికి హాజరైన ప్రజలు

పచ్చని సీమలో తాగునీటి సమస్య బాధాకరం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

జిల్లాలో ప్రజా చైతన్యయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం, అమలాపురం రూరల్

కోనసీమ అంటే పచ్చని పంట పొలాలు కొబ్బరి తోటలతో ఆహ్లాదంగా ఉంటుందని చుట్టూ గోదావరి నది తాగు సాగు నీరుకు కొదవలేదని అనుకుంటే పొరబాటేనని, పచ్చని కోనసీమలో కూడా తాగు, సాగు నీటి సమస్యలతో ప్రజలు బాధపడటం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అమలాపురం గడియార స్తంభం సెంటర్ నుంచి సిపిఎం ప్రజా చైతన్య యాత్ర మంగళవారం ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆండ్ర మాల్యాద్రి, జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ యాత్ర అమలాపురం పట్టణం, వడ్డెర కాలనీ, ఈదరపల్లి, అంబేద్కర్ నగర్ ,ఎగ్జిబిషన్ రోడ్డు, నక్కా వారి పేట, నడిపూడి, కార్మిక నగర్, ఆశా నగర్, మెట్ల కాలనీతో తొలి రోజు యాత్ర ముగిసింది.

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. అమలాపురం పట్టణం, రూరల్, ఉప్పలగుప్తం, అల్లవరం, ముమ్మిడివరం మండలాల్లో ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ముందుకొచ్చి తమ సమస్యలు తెలియజేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సిపిఎం తరపున ప్రజా పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 1న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రారంభమవుతున్న యాత్ర

చేనేత కార్మికులతో మాట్లాడుతూ...

ప్రజల సమస్యలను వింటూ...

సమస్యలు ఏకరువు

ప్రజా చైతన్య యాత్ర నిర్వహించిన సిపిఎం బృందానికి ఆయా ప్రాంతాల్లో ప్రజలు సమస్యలను ఏకరువు పెట్టారు. అమలాపురం పట్టణ ఒకటో వార్డు మెట్ల కాలనీలో తాగునీటి సమస్యలను మహిళలు బృందం దృష్టికి తీసుకొచ్చారు. దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని, కాలనీని ఆనుకుని ప్రహించే పంట కాలువ డ్రెయినేజీగా మారిపోయిందని వాపోయారు. కాలనీకి చెత్త సేకరణ బండి కూడా రావట్లేదన్నారు. ముడి సరుకు ధరలు పెరిగిపోయాయని, ప్రభుత్వం ఆదుకోవాలని బండారులంక చేనేత కార్మికులు తెలిపారు. ఉపాధి కూలీ సక్రమంగా అందట్లేదని, పని దినాలను పెంచాలని బండారులంక ఎగ్జిబిషన్ వీధిలోని ఉపాధి కూలీలు బృందానికి తెలిపారు. చుట్టూ నీరున్నా తాగటానికి గుక్కెడు చుక్క దొరకట్లేదని నడిపూడి నక్కావారి పేట వాసులు వాపోయారు.

అమలాపురం మండలం నడిపూడి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని స్థానికులతో కలిసి శ్రీనివాసరావు పరిశీలించారు. ఖాళీ భూమిని ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సైకిల్ యాత్ర సందర్భంగా కళాకారులు డప్పు వాయిద్యాలతో, ఉద్యమ గీతాలు ఆలపించారు. జిల్లా కమిటీ సభ్యులు జి.కృష్ణవేణి, టి.నాగవరలక్ష్మి, ఎన్.బలరాం, జి.దుర్గాప్రసాద్, డివి.రాఘవులు, డాక్టర్ చల్లా రవికుమార్, నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి, భాస్కర్‌రావు, కె.గోపాల్, జి.సిద్ధార్థ, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ప్రణీత్ సాయి, చైతన్య, అశోక్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు తాత అంగన్‌వాడీ స్కూల్ కావాలి

కార్మిక నగర్‌లో చిన్నారులు వినూత్న రీతిలో నిరసన

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అమలాపురం పట్టణం ఆశా నగర్‌లో పర్యటించిన సిపిఎం బృందానికి ఆసక్తికర సంఘటన ఎదురైంది. పార్టీ కార్యదర్శి శ్రీనివాసరావు కాలనీలో సమస్యలు ఏమిటని స్థానికులను ప్రశ్నించారు. అయితే అక్కడున్న చిన్నారులు తమకు అంగన్‌వాడీ స్కూల్ కావాలి చంద్రబాబు తాతయ్య, మాకు అంగన్‌వాడీ స్కూల్ కావాలి పవన్ కళ్యాణ్ మావయ్య అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుమారు 200 కుటుంబాలు పైగా ఏళ్ల తరబడి ఇక్కడే నివాసం ఉంటున్నామని, కాని నేటికీ ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రం అందుబాటులో లేదని స్థానికులు తెలిపారు. కాలనీకి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రతి రోజూ రూ.20 నీళ్లకు ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోయారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

సాగునీటి సమస్యను పరిష్కరించాలి

రైతుల ఆందోళన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పంట కాలువల్లో సాగునీరు అందక తీవ్ర పంటలు ఎండిపోయే పరిస్థితి తలెత్తిందని, ఈ సమస్యను పరిష్కరించాలంటూ రైతులు ఆందోళనకు దిగారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఎదురుగా సిరిపల్లి- మునిపల్లి ప్రధాన ఆర్ అండ్ బి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వరిచేలు పొట్ట పోసుకునే దశలో పూర్తిస్థాయిలో సాగునీరు అవసరం అని అయితే సాగునీటి ఎద్దడి కారణంగా వరిచేలు ఎండిపోయే పరిస్థితులు తలెత్తయన్నారు. సాగునీటి కోసం ఇరిగేషన్ అధికారులను అడిగితే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులు వచ్చేవరకు తమ ఆందోళనను విరమించేది లేదని రహదారిపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. రైతుల ఆందోళనను తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు ఆందోళన కారుల దగ్గరకు వచ్చారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విఎస్.దివాకర్ సమక్షంలో ఇరిగేషన్ ఎస్ఇ కె.గోపీనాథ్, ఇఇ బి.శ్రీనివాసరావు, ఎఇ ఎస్.పవన్ లు రైతులతో చర్చలు జరిపారు. చర్చల్లో 10 రోజులపాటు నిరంతరాయంగా పంట కాలువలకు సాగునీరు అందిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలపడంతో రైతులు ఆందోళనను విరమించారు. ఆందోళనలో రైతు సంఘాల నాయకులు నీటి సంఘాల అధ్యక్షులు కూటమి నాయకులు పాల్గొన్నారు. డి.ప్రశాంత్ కుమార్,ఎస్ఐ,సిహెచ్, రాజేష్,పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

రైతులతో మాట్లాడుతున్న తహశీల్దార్ దివాకర్

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - అంబాజీపేట

ఉపాధి హామీ నిధులు రూ.కోటి వ్యయంతో చిరతపూడి మెయిన్ రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారి కావడంతో నాణ్యతా ప్రమాణాలతో అధికారులు పర్యవేక్షణలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఎంపిడిఒ జివి.సరోవరరావు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు నిర్మిస్తారన్నారు. ఈ రోడ్డు పరిశీలించిన వారిలో సర్పంచ్ కోట బేబీ రాణి, ఇరిగేషన్ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగి నీడి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైస్ ఎం పిపి నేతల నాగరాజు, ఎంపిటిసి సమాఖ్య ము త్తాబత్తుల ప్రశాంత్, మాజీ సర్పంచ్ సరెళ్ళ వెంక టేశ్వర్లు, వైసిపి మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చిరుతపుడిలో సిసి రోడ్లు పరిశీలిస్తున్న ఎంపిపి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ సరోవరరావు

ప్రయోగాలతో సైన్స్‌పై ఆసక్తి పెంపు

ప్రజాశక్తి - రాజోలు

పాఠ్యపుస్తకాలలో ఉన్న ప్రయోగాలను ప్రత్యక్షంగా చేసి చూపించడం వలన విద్యార్థులతో సైన్స్ పై ఆసక్తిని పెంపొందించవచ్చని రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.కృష్ణ సాయి అన్నారు. జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రయోగాల కార్యశాల నిర్వహించారు. కార్యక్రమంలో రామచంద్రపురం రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కె.కృష్ణ సాయి విద్యార్థుల కు వివిధ సైన్స్ ప్రయోగాలను చేసి చూపించి విద్యార్థులలో సైన్స్‌పై ఆసక్తి ని పెంపొందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పివివి.వరప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ ప్రయోగాలను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం అందుబాటులో కి తెస్తూ, వారిలో సైన్స్‌పై ఆసక్తిని పెంచేందుకు కృషి చేస్తు న్న కృష్ణ సాయిని అభినందించారు. ప్రతీ విద్యార్థి పరిశీలనాసక్తిని పెంపొందించు కోవాలని, సైన్స్ ప్రయోగాలతో అభివృద్ధిని సాధించవచ్చని ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ సాయిని జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడు సి హెచ్.తులసీరావు, పాఠశాల కరెస్పాండెంట్ పివివి.వరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వివేకానంద పాఠశాల్లో సైన్స్ ప్రయోగాల కార్యశాల

పారిశుధ్యంపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

రోజురోజుకూ పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకంపై, పారిశుధ్యంపైనా మంగళవారం మహిళలకు అవగాహన కల్పించారు. పట్టణంలోని 3వవార్డ్ ప్రజలకు, శానిటరీ సెక్రెటరీ సరిత ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరుచేయుట, ప్లాస్టిక్‌ని నిర్మూలించుట, ముఖ్యంగా మహిళలకు ప్లాస్టిక్ ద్వారా వస్తున్న భయంకరమైన వ్యాధుల గురించి వివరించి ప్రతి ఒక్కరూ శుభ్రత, పరిశుభ్రతను, పాటిస్తూ ప్లాస్టిక్‌ని నిర్మించాలన్నారు. అందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగాఉండాలని, తద్వారా భవిష్యత్తు తరాల వారు కూడా ఆరోగ్యవంతులుగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటాము అదేవిధంగా రోడ్లు డ్రైన్లను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయా వార్డు సభ్యులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

యాత్రికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

నూకాంబిక ఉత్సవాల నిర్వహణపై

ఆర్‌డిఒ పి.శ్రీకర్ సమీక్ష

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరులో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీనూకాంబిక అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలను పురస్కరించుకుని యాత్రికులకు అధిక ప్రాధాన్యత కల్పించడంతో పాటు కనీస సౌకర్యాల కల్పనను కృషి చేయాలని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ కోరారు. స్థానిక నూకాంబిక అమ్మవారి ముఖ మండప ఆవరణలో మంగళవారం అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష జరిగింది. ఈసందర్భంగా ఆలయ ఇఒ ఉండవల్లి వీర్రాజు చౌదరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్‌డిఒ శ్రీకర్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ పాల్గొని ఈనెల 28న ప్రారంభమయ్యే జాతర, తీర్థ మహోత్సవాలకు వచ్చే యాత్రికులకు సక్రమంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ మాట్లాడుతూ యాత్రికులకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఎక్కడికక్కడ పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించామన్నారు ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఫైరింజన్‌తో పాటు 108 వాహనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండపేట ఫైర్ ఇన్‌స్పెక్టర్ జె.హనుమంతరావు, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డి.సాయికిషోర్ తెలిపారు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో డిఎం కె.దుర్గా ప్రసాద్ తెలిపారు. అలాగే రావులపాలెం, రామచంద్రపురం, రాజమహేంద్రవరం బస్ డిపోల నుంచి తీర్థోత్సవాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామని ఆర్‌టీసీ అధికారులు తెలియజేశారు. అనంతరం ఆలయ ఆవరణలో అధికారులందరూ సంయుక్తంగా అమ్మవారి తీర్థోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.

నూకాంబిక దేవస్థానం పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ శ్రీకర్

నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు

శ్రీనూకాంబిక అమ్మవారిని ఆర్‌డిఒ శ్రీకర్, ఎంపిడిఒ ఐ.రాజు, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్,విద్యాసాగర్, ఎస్ఐ ఎం,అశోక్ దర్శించుకున్నారు. తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ ఎస్.రవికుమార్, జెఇపి,పద్మ, హెచ్ఇ ఉవివి,రాజా, లైన్ ఇన్‌స్పెక్టర్ వి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మండలాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేసి మండలాన్ని అన్ని రంగాలలోనూ అభివద్ధి చేసేందుకు కృషి చేద్దామని ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు తరచూ హాజరు కాకపోవడం పట్ల చినగాడవిల్లి సర్పంచ్ బద్రి బాబ్జి తో పాటు పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. ప్రతి మండల సమావేశం లోను ఇదే పరిస్థితి తలెత్తుతోందన్నారు. అధికారులు హాజరుకాని సమావేశాలకు తమను ఎందుకు పిలవడం అని ప్రశ్నించారు .గ్రామాల్లో అనేక సమస్యలు ఉంటున్నాయని వాటిని సమావేశంలో అధికారులు దష్టికి తీసుకువచ్చి పరిష్కరించే అవకాశం కోల్పోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుతో ప్రజాప్రతినిధులుగా తాము గ్రామాల్లోని చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరిం చలేకపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని గోపవరం ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు కోరారు. సమావేశంలో జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు అహ్మద్ ఆలీషా, ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్ కుమార్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్ లు కుంచే బుల్లియ్య, జిన్నూరి వెంకటేశ్వరరావు, నల్లా బాబండి వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ నిలుపుదల చేయాలంటూ వాకౌట్

ఎబిసిడి ఎస్‌సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలంటూ మండల సర్వసభ్య సమావేశం నుంచి మాల ప్రజాప్రతినిధులు వాకౌట్ చేశారు. మంగళవారం ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన ఎస్ ఎస్ వర్గీకరణ చేపట్టిందని నిరసన వ్యక్తం చేస్తూ సమావేశంలో పాల్గొన్న జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు,వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు లతోపాటు మాల ప్రజాప్రతినిధులు సమావేశం ముగిసే సమయంలో సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అనంతరం కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టారు. వర్గీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో సర్పంచ్ లు కుంచే బుల్లియ్య,పెయ్యల రాజ్ కుమార్, వాకపల్లి ఈశ్వరి, జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడు కొండలు, తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, కాట్రు ధనలక్ష్మి, వరసాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి జానకి

వర్గీకరణపై ఎస్‌సి ప్రజాప్రతినిధుల నిరసన

కార్టూ'నిజం'



వాట్సాప్‌లో పదో తరగతి ప్రశ్నపత్రం

పిఎసిఎస్ సంఘం మహాజన సమావేశం

ప్రజాశక్తి - అయినవిల్లి

నేదునూరు పిఎసిఎస్ సంఘ మహాజనసభ మంగళవారం నేదునూరు సొసైటీ సిఇఒ గోకరకొండ లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి పిఐసిఎం అలీ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సంఘ మహాజన సమావేశం నందు సంఘం యొక్క జమా ఖర్చులు, 2025-26 అంచనా బడ్జెట్ మహాజనసభ నందు సంఘ సభ్యులకు వివరించారు ఈ సందర్భంగా సభ్యులు ఏక గ్రీవంగా తీర్మానించి ఆమోదింపజేశారు ఈ సందర్భంగా రైతులు తమ షేర్ దానంపై డివిడెండ్ పెంచలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు చింతపల్లి సత్యనారాయణ, గంజి వీరన్న బాబు, నల్లచెరువు గ్రామ సర్పంచ్ గుండుమోగుల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వర్రే శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు ఎంపిటిసి ఇండుగుల వెంకట్రామయ్య, గుర్రం నారాయణస్వామి, గుండు మోగుల వెంకట సుబ్బారావు, రావూరి ప్రభాకర్‌రావు, గుత్తుల రామకృష్ణ, తర్పట్ల వెంకటేశ్వరరావు, చిలువూరి కాశీ విశ్వనాథ రాజు, మోటూరి కుమార సత్యనారాయణ స్వామి, వినిపె మహారాజు, రావూరి వెంకటరత్నం, వద్దు రెడ్డి సత్యనారాయణ, కాగిత సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు.

నేదునూరు పిఎసిఎస్ నందు బడ్జెట్ తీర్మానం చేస్తున్న సభ్యులు

భూ రీ సర్వేపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి -అయినవిల్లి

చింతనలంక, పోతుకుర్రు గ్రామాల్లో భూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ నాగలక్ష్మమ్మ అధ్యక్షతన అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. భూమి ఉన్న రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ సిబ్బందికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు రైతులు, రీ సర్వే డిటి, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చింతనలంకలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు తదితరులు

నేడు ఎంఎల్‌ఎ ఆధ్వర్యంలో

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎంఎల్‌ఎ చాంబర్ నందు ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. పట్టణ, మండల ప్రజలు తమ సమస్యలు పై ఏమైనా ఫిర్యాదులు ఉంటేప్రజావేదికలో తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను తాను పరిష్కరిస్తానని ఎంఎల్‌ఎ వేగుళ్ల తెలిపారు.

'పాళ్లమ్మ' ఆలయ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈదరాడ శ్రీ పాళ్లమ్మ అమ్మవారి జాతర ఉత్సవ కమిటీ సభ్యులచే మంగళవారం ఎంఎల్‌ఎ వర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు అందరూ ఆలయ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలన్నారు. ఆలయ అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాళ్లమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, మాజీ ఎంఎల్‌ఎ ఎం.ఎ.వేమా, సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి, చాగంటి స్వామి, వర్జినేని వెంకట్రామయ్య, మొల్లేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయ ఉత్సవ కమిటీని సత్కరిస్తున్న రాజోలు ఎంఎల్‌ఎ వరప్రసాద్

నేరాలు ఘోరాలు

చెరువులో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చేబ్రోలు గ్రామంలోని కొత్తపేటకు చెందిన సలాది వీరపురుషోత్తం(32) మంగళవారం ఉదయం బహిర్భూమికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో జారీ పడి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య పద్మలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం స్కూల్ బస్సు, బైక్ ఢీ కొట్టిన ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఎస్ఐ వి.మౌనిక సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్షతగాత్రులను వెంటనే పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. క్షతగాత్రులు జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

వరకట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

వరకట్నం వేధింపులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు మంగళవారం వెల్లడించారు. పట్టణంలోని ఇబిసి కాలనీకి చెందిన కోలా సునీతకు నాలుగేళ్ల క్రితం పిఠాపురం మండలం నవ కండ్రవాడకు చెందిన ఆనంద ప్రసాద్‌తో వివాహం జరిగింది. నాడు కట్నంగా రూ.4.50 లక్షలు, బంగారు ఆభరణాలను ఇచ్చారు. వీరికి ఒక పాప జన్మించింది. ఈ నేపథ్యంలోనే భర్త ఆనందప్రసాద్ అదనపు కట్నం కోసం సునీతను శారీరకంగా, మానసింగా వేధిస్తున్నాడని, అతని తల్లి నాగమణి, ఆడపడుచు తోట సత్యవేణి, తదితరులు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

గడ్డి మందు చల్లించిన సర్పంచ్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కోతకు సిద్ధమవుతున్న పంట చేనుపై గడ్డి మందు చెల్లించి ధ్వంసం చేసిన సర్పంచ్ పై ద్రాక్షారమ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాళ్లపొలం గ్రామ సర్పంచ్ కట్టా గోవిందు అదే గ్రామంలో తన బంధువైన పిల్లి వీర మణికంట, పిల్లి నాగమణికి సంబంధించిన పంట చేలో వివాదాలు ఉన్నాయి. దీంతో సర్పంచ్ గోవిందు అతని చిన్న కుమారుడు కట్టా ప్రియ దుర్గ వెంకటేష్‌తో కలిసి మరో ఇద్దరు కూలీలను తీసుకుని వచ్చి, వరి పొలంలో రాత్రి వేళ పంట పొలాన్ని మొత్తం గడ్డి మందు చల్లించారు. దీంతో కోతకు సిద్ధమైన పంటను నాశనం చేశారని ద్రాక్షారామ పోలీసులకు మణికంఠ ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి ఎస్ఐ లక్ష్మణ్ తాళ్లపొలం సర్పంచ్ గోవింద్‌పె నమోదు చేశారు.

2న ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వచ్చే నెల 2న కలెక్టరేట్ల ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎన్.మునేశ్వరరావు పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఫ్యాప్టో కార్యాలయంలో మంగళవారం మునేశ్వరరావు అధ్యక్షతన తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2న కలెక్టరేట్‌ల ఎదుట జరిగే ఫ్యాప్టో ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీలలో కొత్త చట్టంలో స్టడీ లీవ్స్ ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలు బదిలీల్లో చూపించడం మంచిది కాదని, ఇంతవరకు జరిగిన బదిలీల్లో ఆ నిబంధన లేదని దానిని సవరణ చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి యు. వెంకట్రావు, స్టేట్ కౌన్సిలర్ జివివి.సత్యనారాయణ, మోర్త రాజశేఖర్, గుత్తాల వెంకటేశ్వరరావు, మడికి నాగభూషణం, ఎన్.సత్యనారాయణ, పి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సార్వత్రిక ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను విస్మరించి ప్రజలకు అన్యాయం చేశాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్సమట్ల ఉదయ భాస్కర వర్మ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికలు జరిగి దాదాపు ఏడాది గడుస్తున్నా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వర్మ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అవసరమైన పెట్టుబడి దారులను ఆహ్వానించి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. రాజధాని నిర్మాణం విషయంలో స్పష్టత నివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

కృష్ణ మాదిగకు నాయకుల అభినందన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎస్‌సి వర్గీకరణ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలకు అందించిన మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి బాబూ జగ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు క్షీరాభిషేకం చేసి అభినందనలు తెలియజేశారు. మంగళవారం కామనగరువు బుచ్చమ్మ అగ్రహారం శివారు సుభాష్ లేఅవుట్ లో అసోసి యేషన్ అధ్య క్షుడు మడికి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. పాల్గొన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు సభ్యులు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళుతున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అసోసి యేషన్ సభ్యులు కొరుకూరి కృపావరం, కవి సీలి స్యాంసన్, లెక్చరర్ సిర్రా కాంత రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ సిబ్బందికి అభినందనలు

జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేస్తున్న జెసి టి.నిషాంతి

ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలోనూ జరగని విధంగా విజయవంతం చేసిన సిబ్బంది ఉత్తమ సేవలను గుర్తించి ప్రశంసాపత్రాలు, మెమెంటోలతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి అభినందించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ లో సిబ్బంది చూపిన ప్రత్యేక చొరవను అభినందిస్తూ విజయోత్సవ సభను జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల కృషిని విజయాలను ప్రతిభను నైపుణ్యాలను గుర్తించి సభను నిర్వహించడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో మంచిగా పనిచేయడానికి ప్రేరణగా ఉద్యోగుల ఉత్పాదక శక్తిని పెంచే దిశగా విజయోత్సవ సభను నిర్వహించామన్నారు. రానున్న రబి సీజన్లో కూడా ఆధునిక విధానాల ద్వారా జిల్లాను ముందంజలో నిలపడానికి ఇదే పంథాను కొనసాగించాలన్నారు కోనసీమ జిల్లాలో ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు కేంద్రాలు 371 ఆర్ఎస్కేఎస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించామన్నారు. మొత్తం 2,27,415 మెట్రిక్ టన్ను ల ధాన్యాన్ని జిల్లాలో 39,180 మంది రైతుల నుంచి, అదేవిధంగా 6,090 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కష్ణా జిల్లా రైతుల నుండి కొనుగోలు చేసి, రూ 523 కోట్లను 48 గంటల లోపే రైతుల ఖాతాలలో నేరుగా జమ చేశామన్నారు. జిల్లాలో విజయవంతంగా సరైన సమయంలో పూర్త యిన ప్రాముఖ్యత గల ప్రక్రియగా ఆమె అభివర్ణిం చారు. ఇ-క్రాప్ నమోదు నుంచి మొదలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వరకు లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది కీలక పాత్ర పోషించినందుకు అభినందనలు తెలిపారు. ధాన్యం రక్షణ కొరకు రైతులకు సరఫరా చేసిన తార్పాలిన్ల అంశాన్ని రాష్ట్రస్థాయి పౌరసర ఫరాల అధికారులు ప్రశంసించి ఈ తరహా విధానాన్ని రాష్ట్ర వ్యా ప్తంగా అమలుకు సంకల్పించారన్నారు. ధాన్యం కమిషన్ నిధులతోనే ఆర్ఎస్కేలలో స్టేషనరీ, టార్పాలిన్లు కొనుగోలు చేశామన్నారు. గోను సంచులు, హమా లీలు, రవాణా వంటి సదు పాయాలను ప్రాథమిక సంఘాల ద్వారా అం దించి, రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించి రైస్ మిల్లులకు తరలించడం రైతులకు సమయానికి నగదు చెల్లింపు చేయ డంలో కీలక పాత్ర పోషించి విజయవంతం గా పూర్తి చేసినందుకు డిసిఓకు అభినందనలు తెలిపారు. జిల్లా సరఫరా అధికారి వారి సిబ్బంది ఇతర అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి రైస్ మిల్లుల నుంచి బ్యాంక్ గ్యారెంటీ సేకరణ, గోను సంచుల సేకరణ, ఆర్ఎస్కెలను రైస్ మిల్లులకు అనుసంధానం చేయడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. అలాగే, రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారుల ను ఏర్పాటు చేసి, ధాన్యం దిగుమతిలో ఏ విధమైన ఆలస్యం లేకుండా చూసి, మిల్లుల్లో తనిఖీ కార్యక్రమాలు చేపట్టి, రైస్ మిల్లర్లు సమయానికి స్పందించి, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు, సేకరణ ప్రక్రియ విజయ వంతంగా నిర్వహించినం దుకు హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నాను. జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ వారి సిబ్బంది సహాయ మేనేజర్లు, కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, కలసి రైతు పొలం వద్ద నుండే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, 371 ఆర్ఎస్కేలలో నియమించబడిన సిబ్బందికి శిక్షణ తరగతుల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాటించవ లసిన నియమాలు, విధానాలపై అవగాహన కల్పించి ఆర్.ఎస్.కె సిబ్బందికి అవసరమైన సదుపాయాలన్నింటినీ, తేమ శాతం అనాలిసిస్ కిట్లు అంద జేయడంతో పాటు, రైతులకు ధాన్యం కొనుగోలు విధానం అర్థ మయ్యేలా కరపత్రాలు బ్యానర్లు ఆర్ఎస్కే ల వద్ద ఏర్పాటు చేశారని రైతులకు అవసరమైన గోను సంచులు, రవాణా కోసం వాహనాలను సిద్ధం చేయడంతో పాటు, ధాన్యంలో తేమ తరుగులో ఏ విధమైన లోపాలు లేకుండా, జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థ వంతంగా పర్యవే క్షించిందన్నారు. నిర్దేశించిన 48 గంటల లోపే రైతుల ధాన్యానికి సంబంధించిన నగదు నేరుగా వారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు చేపట్టారన్నారు. రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని నిర్ణీత సమయానికి 100 శాతం సిఎంఆర్ రూపంలో పూర్తిచేసి, బియ్యం రూపంలో బఫర్ గోదాములకు తరలించి, రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించిన జిల్లా మేనేజర్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, డి సి ఓ ఎస్ మురళీకష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు అభినందలు చెబుతున్న తహశీల్దార్,సిబ్బంది

త్రో బాల్ విజేతలుగా మహిళా ఉద్యోగులు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రెవెన్యూ జిల్లా స్పోర్ట్స్‌లో త్రో బాల్ డిస్టిక్ విన్నర్ గా మహిళా ఉద్యోగులు నిలిచారు. ఇందులో కపిలేశ్వరపురం మండలం లోని మహిళా ఉద్యోగులు ట్రోఈఫీ సాధించడంతో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం తహశీల్దార్ పి చిన్నారావు, ఆర్ఐ అజ్జమ్మ, కార్యాలయ సూపరింటెండెంట్, విఆర్ఒలు, విఆర్ఎలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

CHANGE OF NAME

I, Viswanadhula Mallikarjuna Rao, S/o. Satyanarayana, R/o. H.No. 3-16-209, Flat No. 502, Swarna Twin Apartments, Sri Vidya Colony, Godarigunta, Kakinada - 533003, has changed my son name from **VISWANADHULA VEERA VENKATA TANISH DURGA PRASAD** (Old Name) to **VISWANADHULA THANISHSRIDURGA** (New Name) for all future purpose.

బిసి జిల్లా ఉద్యోగుల సంఘం ట్రెజరర్‌గా దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వాసా నాగ వీర దుర్గాప్రసాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్థిక కార్యదర్శిగా మంగళవారం నియమితులయ్యారు. బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం సారథ్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుబ్బల మురళీకృష్ణ, సుబ్బరాజు, పల్లంరాజు, మండల శాఖ అధ్యక్షులు బొంతు లోకేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావుతో పాటుగా మండలంలో అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా నూకాంబిక జాతర

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర, కపిలేశ్వరపురంలో ఉన్న నూకాంబిక అమ్మవారు జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయాల ఇఒలు రాంబాబు రెడ్డి, కృష్ణ చైతన్య లుతెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి కపిలేశ్వరపురం గ్రామంలో ఆనవాయితీగా మోదుగ పువ్వులతో అలంకరించిన అమ్మవారి గరగను గ్రామ వీధుల్లో ఊరేగించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతర మహోత్స వాల్లో భాగంగా ఈనెల 27న అమ్మవారి చిన్న జాతర, 28న పెద్ద జాతర, 29న. తీర్థం, నైవేద్యాలు సమర్పణ, 30న. ఉగాది వేడుకలతో అమ్మవారి జాతర మహోత్సవాలు ముగి స్తాయని ఆలయాల ఇఒలు, నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయాలను రంగురంగుల తో సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాల తో అలంకరించారు .

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారి

సబ్సిడీపై పెసర, మినుము విత్తనాలు

ప్రజాశక్తి - కె.గంగవరం

కె.గంగవరం మండలం పామర్రు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బలుసు రవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వరి పంట పాలు పోసుకునే దశలో ఉన్నదనీ సరైన నీటి యాజమాన్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. దోమ పరిస్థితిని బట్టి సరైన మందులు ఉపయోగించాలి అన్నారు. మూడో పంటగా అపరాల సాగు చేసుకోవాలని, రైతులకు అవసరమైన పెసలు మినుములు సబ్సిడీపై అందజేస్తున్నామని వాటిని మండలంలో రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడటం వల్ల భూసారం కోల్పోతూ వస్తుందని మనం తిరిగి భూసారాన్ని పెంచాలంటే అపరాలు, పచ్చిరొట్ట పంటలు వేయడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతాయని వివరించారు, ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

నవోదయకు కోటిపల్లి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - కె.గంగవరం

కర్రి దుర్గాధన ప్రసాద్

మండలంలోని కోటిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న కర్రి దుర్గా ధన ప్రసాద్ నవోదయకు ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నవోదయ ప్రవేశానికి జరిగిన ప్రవేశ పరీక్షలలో ఎంపికై ఆరో తరగతిలో ప్రవేశిస్తాడని ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ వెల్లడించారు. కోటిపల్లి పాఠశాల నుంచి నవోదయకు ఎంపికకావడం పట్ల ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు, ఆంజనేయులు, ప్రజా పతినిధులు విద్యార్థిని అభినందించారు.

నేడు లొల్లలో ఆధార్ క్యాంప్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని లొల్ల గ్రామ సచివాలయం వద్ద బుధవారం ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నపిల్లలకు కొత్త ఆధార్, పుట్టిన తేదీ, పేరు మార్పులు చేర్పులు చేసుకునేవారు ఆధార్ క్యాంప్ ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

నైతికవిలువలు పెంచడానికి కథలు దోహదం

ప్రజాశక్తి - ఆలమూరు

చిన్నారుల్లో నైతిక విలువలు, పఠనాసక్తి పెంపొందించడానికి కథలు ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వ్యాఖ్యానించారు. బాల మందిరం, గోదావరి బాలోత్సవం నేతృత్వంలో జరిగిన బాలల కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన 80 ఉత్తమ కథలతో కూడిన గోదావరి బాలల కథల పుస్తకాన్ని మంగళవారం చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్‌డిఒ పి.శ్రీకర్, ఎంపిడిఒ ఐ.రాజు, తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ, ఎస్ఐ ఎం.అశోక్ తదితరల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. చిన్నారుల కోసం చిన్నారులే రాసిన కథలు పుస్తకంగా రావడం అభినందనీయమన్నారు. చిన్నారుల్లో రచనాసక్తిని ప్రోత్సహించడానికి బాల మందిరం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారంతా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ శ్రీ, ఇఇ ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ పి.పద్మ, మండపేట ఫైర్ ఇన్‌స్పెక్టర్ ఎ.హనుమంతరావు, నేతలు వైట్ల శేషుబాబు, గన్ని చిన్నబ్బు, ఉపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు, వాసా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందిస్తున్న ఎంఎల్ఎ

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - మామిడికుదురు

గోగన్నమఠం - పల్లిపాలెం లో మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పట్టా అదియ్యకు చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. ప్రమాద సంఘటన స్థలాన్ని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ పరిశీలించి జరిగిన నష్టాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు మాట్లాడుతూ కట్టుబట్టలతో సహా సర్వం కోల్పోయామని మీరే మాకు అండగా ఉండాలన్నారు. చేపలు అమ్ముకొంటూ జీవనం సాగిస్తున్నామని ఎంఎల్ఎ వద్ద బాధిత కుటుంబం ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. స్థానిక నాయకులు సమకూర్చిన ఆర్థిక సాయాన్ని, నిత్యావసర సరుకులను ఎంఎల్ఎ బాధిత కుటుంబానికి అందించారు. ఎంఎల్ఎ వెంట అల్లు సురేష్, ఎన్‌డిఎ కూటమి నాయకులు తదితరులు ఉన్నారు .

ఒరిజినల్ మార్కుల మెమో పోయినది

బైపో శ్రీ సంజయ్, S/o. లక్ష్మణరావు, ఇంటి నెంబర్. 4-107, అరుంధతి పేట, లివింగ్ గాడ్ వీధి, చివటం, తూ॥గో॥జిల్లా అను నా యొక్క టెన్త్ క్లాస్ ఒరిజినల్ మార్కుల మెమో (నం.2210105740) రు గలది ఇల్లు మారుతుండగా పోయినది. దొరికినవారు పై అడ్రస్‌లోని 7799846683 కు తెలియజేయగలరు.

చిరునామా:
బైపో శ్రీ సంజయ్
S/o. లక్ష్మణరావు, ఇంటి నెంబర్. 4-107, అరుంధతి పేట, లివింగ్ గాడ్ వీధి, చివటం, తూ॥గో॥జిల్లా
సెల్:77998 46683

Before the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
(Application for reference of a Dispute to Arbitration)
AACF No. 40 of 2023

Between:
Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd. No. U 65992 AP 2009 PTC 065377) rep. by its Managing Director / Foreman Sri Chavili Sri Rama Krishna of Peddapuram. ...*Petitioner/ Disputant*
AND
Jonnada Subhadra and Others ...*Respondents/ Opponents*
Opponent No-1:
Jonnada Subhadra, W/o. Veerababu, Gummalla Doddi Village, Korukonda Mandal.

పై నెంబర్ దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ. 1,67,638/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అపోనెంట్స్ నెం.1 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 08-4-2025వ తేదీన వాయిదా అయివున్నది. పై నెంబర్ దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది. 08-4-2025వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయి తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించుదురు.

By Order of
Kakinada **Deputy Registrar of Chits**
Dt: 18-3-2025 KAKINADA

చెక్ బుక్స్ పోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ మునిసిపాలిటీ, గొడారిగుంట, చిన్న శెట్టిబలిజపేట, డోర్.నెం. 3-17-43 ప్రాంత కాపురస్తులు **దాసరి వీరభద్ర రావు కుమార్తె దాసరి కేదారి సుబ్రహ్మణ్యేశ్వరి,** యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా యొక్క గాంధీనగర్ యూనియన్ బ్యాంక్ **A.C.No. 014110100081507** సంబందించిన చెక్కులు అనగా **2007282 to 2007284, 2007286** నుండి **2007300** వరకు గల ఒక చెక్‌బుక్ మరియు నా యొక్క మరొక ఎకౌంట్ HDFC, నాగమల్లితోట బ్రాంచ్‌కు **A.C.No.50100472961985** ఎకౌంట్ కు సంబందించి **000005,000007** నుండి **000011,000013** నుండి **000055** వరకు గల చెక్ బుక్ మరియు **Chennai Coffee Day A.C.No. 50200071511472** ఎకౌంట్‌కు సంబందించిన మరొక చెక్ బుక్ **000003** నుండి **000100** వరకు గల చెక్ బుక్‌ను నేను కాకినాడ సినిమా రోడ్ నుండి గొడారిగుంట వెళ్తున్న సమయంలో **10-02-2025** న మార్గ మధ్యంలో పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైన ఈ చెక్ బుక్స్ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు తగిన పారితోషకం ఇవ్వబడును.

D.K. Subrahmanyeswari,
D/o. D. Veerabadhra Rao, D.No. 3-17-43, Chinnasetti Balija Peta, Gudarigunta, Kakinada - 533003, Cell: 9524441919.

దాతకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న సహాయ కమిషనర్

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

కాకినాడకు చెందిన వాసులు దిగుమర్తి పద్మావతి, శ్రీనివాస్ దంపతులు మంగళవారం అప్పనపల్లి బాల బాలాజీ స్వామి దర్శనం చేసుకున్నారు. వీరు ఆలయ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు వారి చిరంజీవి తత్వ షణ్ముఖ పేరుమీద రూ.లక్ష విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజుకు అందజేశారు. దాత దంపతులకు సత్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

ఆదరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రభుత్వం బిసిల కోసం అమలు చేస్తున్న ఆదరణ-3 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కె.రత్నకుమారి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వం ఆదరణ-3 ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఆ కులాలకు చెందిన నాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రజక, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, చేనేత సంఘం, తాపీమేస్త్రీ, వెల్డర్సు, టైలర్సు, కల్లుగీత సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ పథకంద్వారాకావల్సిన పరికరాల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉంటాయి తదితర వివరాలను ఎంపిడిఒ తెలుసుకున్నారు. సమావేశంలో మండల టిడిపి నాయకులు పుచ్చల శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయం ఎఒ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లి సచివాలయం వద్ద అవగాహన కల్పిస్తున్న అధికారులు

గ్రామాల్లో నవోదయం-2పై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సారా రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నవోదయం-2 నిమిత్తం మంగళవారం మండలంలోని కామనగరువు, రెడ్డిపల్లి, తాండవపల్లి గ్రామాలలో నాటుసారా తయారు చేయుట, అమ్మకం, తాగుట వలన కలిగే నష్టాలను వివరిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అమలాపురం వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యొక్క సచివాలయ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, అమలాపురం ప్రొబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విటివివి. సత్యనారాయణ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్ఐ పి.బాలాజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాపు నేత సూర్యారావు కన్నుమూత

ప్రజాశక్తి - మండపేట

కాపునేత, మండపేట కాపు అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షుడు సిద్ధిరెడ్డి సూర్యారావు (86) అనారోగ్యంతో సోమవారం అర్ధరాత్రి కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సూర్యారావు మృతిపట్ల మండపేట కాపు సంఘం తదితరులు మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE 7th ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM PROHIBITION AND EXCISE MAGISTRATE, KAKINADA
O.S.No.1019 / 2023

Between:
State Bank of India, Public Corporation constituted under State Bank of India Act, 1955 with its Central Office at Mumbai, local Head Office at Hyderabad and carrying on banking business amongst other places in India in particular at its RAMARAOPETA BRANCH, (BR. CODE 21247) Stressed Assets Resolution Centre (SARC & RASMECC) at Kakinada rep. by its Asst. General Manager, Kakinada ...Plaintiff
and
M/s. Sravya Color World, rep.by its Proprietor Smt. Mudumba Subha & another ...Defendants

To: D1: M/s. Sravya Color World, rep. by its proprietor **Smt. Mudumba Subha**, W/o. Ram Gopal, aged 41 years, Business, (Old Address: D.No.10-4-49, Opp. Subbayya Hotel Lane, Ramaraopet) presently residing at D.No.7-4-12, Sesha Sai Street, Ramaraopet, Kakinada, Kakinada District - 533 004 KJCJ.

D2: Sri Nayani Udaya Bhaskar, S/o. Veerabhadra Rao, aged 39 years, Business, D.No.5-2-52/A, Madireddivari Street, Suryaraopet, Kakinada, Kakinada District - 533 001 KJCJ.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**10-04-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.రమణమూర్తి
అడ్వకేట్, డో.నెం.7-8-12, రామారావుపేట కాకినాడ, సెల్: 9848502492

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 1/2025

Between:
అనందం సూరిబాబు, వయస్సు 48 సం॥లు, S/o. మార్కండేయులు, హిందు, రాజమండ్రి, రాజమహేంద్రవరం District Formerly, E.G.Dt., **-పిటిషనర్**

1. పచ్చిగోళ్ళ సూర్యనారాయణ, వయస్సు 58 సం॥లు, S/o. Not known, Advocate, sri Ramanuja Residency Apartments, RTC Bus Stand Back side, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9849682517, పిన్‌కోడ్: 534301.
2. గమిని నాగేశ్వరరావు, వయస్సు 54 సం॥లు, S/o. సర్వేశ్వరరావు, హిందు, బిజినెస్, ఓనర్: గణపతి థియేటర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9177760077, 9440329493, పిన్‌కోడ్: 534301.
3. కోదాటి వెంకట సూర్యనారాయణ, వయస్సు 68 సం॥లు, S/o. not known, హిందు, బిజినెస్, 4వ వార్డు, కోట సత్తెమ్మ తల్లి గుడి దగ్గర, సత్య శ్రీ మిని ఫంక్షన్ హాల్ Opposite, తిమ్మరాజుపాలెం పోస్ట్, తిమ్మరాజుపాలెం (V), నిడదవోలు మండలం, సెల్: 9866388152, పిన్‌కోడ్: 534301.
4. పాటి అయ్యప్పా మణికంఠ బాల, వయస్సు 33 సం॥లు, S/o. Not known, హిందు, బిజినెస్, శ్రీ చంద్ర ఆటో ఏజెన్సీ, మెయిన్‌రోడ్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 7013460161, పిన్‌కోడ్: 534301.
5. గిద్ద వేణు, వయస్సు 52 సం॥లు, S/o. వెంకటేశ్వరరావు, హిందు, బిజినెస్, LKK Heights Apartmetns, 2nd Left Veedhi, Axis Bank backside, Santhi Nagar, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 7207172967, పిన్‌కోడ్: 534301.
6. రావిపాటి నాగమణి, వయస్సు 62 సం॥లు, W/o. అన్నవరం, హిందు, బిజినెస్, Sita Ramalakshmi Apartments - 205, RTC Bus Stand backside, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9347883674, పిన్‌కోడ్: 534301.
7. ఆలమూరి రాజశేఖర్ @ రాజా, వయస్సు 50 సం॥లు, S/o. Not known, హిందు, బిజినెస్, డో.నెం. 2-19-14, శాంతినగర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9666577577, పిన్‌కోడ్: 534301.
8. బోనం వాణిశ్రీ అనే వాణి, వయస్సు 55 సం॥లు, W/o. Not known, హిందు, బిజినెస్, శాంతినగర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, పిన్‌కోడ్: 534301.
9. ఉప్పలూరి విజయలక్ష్మి, వయస్సు 45 సం॥లు, W/o. శ్రీనివాసు, హిందు, బిజినెస్, సీతారామలక్ష్మి అపార్ట్‌మెంట్, 205, RTC Bus Stand backside, నిడదవోలు (V), నిడదవోలు మండలం, పిన్‌కోడ్: 534301.
10. ఆర్.త్రినాథ్, వయస్సు 56 సం॥లు, S/o. రుద్రమూర్తి, హిందు, బిజినెస్, నగరం, కేశవరం మండలం, హైదరాబాద్, సెల్: 8125572771, పిన్‌కోడ్: 534301.
11. జి.లక్ష్మి పారరాజు, S/o. not known, వయస్సు 53 సం॥లు, హిందు, బిజినెస్, Sri Lakshmi Watch & Cell Care, గణపతి సెంటర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 8309739589, పిన్‌కోడ్: 534301, JCJ నిడదవోలు.
12. పినిశెట్టి వెంకట నాగబాబు, వయస్సు 37 సం॥లు, S/o. స్వామినాయుడు, హిందు, బిజినెస్, చినగాడవల్లి (V), ఉప్పలగుప్తం మండలం, పిన్‌కోడ్: 533222, JCJ, అమలాపురం.
13. పినిశెట్టి కాశి, వయస్సు 45 సం॥లు, S/o. స్వామినాయుడు, హిందు, బిజినెస్, చినగాడవల్లి (V), ఉప్పలగుప్తం మండలం, పిన్‌కోడ్: 533222, JCJ, అమలాపురం
14. బోడపాటి శ్రీనివాసరావు, S/o. సత్యనారాయణ, వయస్సు 53 సం॥లు, హిందు, బిజినెస్, బోడపాటివారిపాలెం, H/o. పి.గన్నవరం, పి.గన్నవరం మండలం, పిన్‌కోడ్: 533240, JCJ, కొత్తపేట.
15. బోడపాటి దుర్గాప్రసాద్, S/o. సాయిబాబు, వయస్సు 38 సం॥లు, హిందు, బిజినెస్, బోడపాటివారిపాలెం, H/o. పి.గన్నవరం, పి.గన్నవరం మండలం, పిన్‌కోడ్: 533240, JCJ, కొత్తపేట.
16. సుందరనీడి వెంకట సత్యనారాయణ, S/o. అమ్మిరాజు, వయస్సు 37 సం॥లు, హిందు, బిజినెస్, బోడపాటివారిపాలెం, H/o. పి.గన్నవరం, పి.గన్నవరం మండలం, పిన్‌కోడ్: 533240, JCJ, కొత్తపేట.
17. దొంగ గోపి, S/o. Not known, వయస్సు 35 సం॥లు, హిందు, బిజినెస్, శ్రీ కృష్ణవేణి రివైడింగ్ వర్క్స్, కర్నాటక బ్యాంక్ ఎదురుగా, పాటిమీద, నిడదవోలు - 534301, సెల్: 9849572788, JCJ, నిడదవోలు

...రెస్పాండెంట్లు *R1 to R17*

పై నెంబరు I.P. లో R1 to R17 రెస్పాండెంట్లపై పిటిషనర్ I.P. పిటిషన్ దాఖలు చేసినారు. పై నెంబరు I.P. పిటిషన్‌లో రెస్పాండెంట్లకు ఏవిధమైన ఆక్షేపణలున్నచో తెలియజేయమని పై శ్రీ కోర్టు వారు **ది. 22-4-2025 సం॥ తేదీన వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరయ్యి ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల ఈ రెస్పాండెంట్లపై పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కొత్తపేట **K.Rajeev,** Advocate
16-3-2025 Kothpeta,
Cell: 98496 78555